సూర్య
గురువారం 12 ఫిబ్రవరి 2026

# ఉప్పల్ కు నిధుల వరద..పనుల జాతర..

# రూ.17.50 కోట్ల నిధులు మంజూరు

## సీసీ రోడ్లు,స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ కు మరోసారి అభివృద్ధి పనులకు భారీగా నిధులు మంజూరు అయ్యాయి. రూ.17.50 కోట్లతో డివిజన్ పరిధి కాలనీలలో సీసీ రోడ్లు,స్ట్రామ్ వాటర్ పైపు లైన్లు,వివిధ ఇతర అభివృద్ధి పనులకు మంగళవారం కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కాలనీల సంక్షేమ సంఘాలు, కాలనీవాసులతో కలిసి మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన చేసిన పనులు, నిధుల వివరాలను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు. రామంతాపూర్ కేటర్ నగర్ లో రూ1.15 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రామాంతపూర్ బృందావన్ కాలనీలో రూ.58 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు,బీబీసాహెబ్ మక్తా పరిధిలోని కాలనీలు శ్రీశ్రీనగర్ కాలనీలో రూ.90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు,అమృతకాలనీలో రూ.1.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు,శ్రీశక్తికాలనీ,సౌత్ స్వరూప్ నగర్ కాలనీలలో రూ.40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు,ఉప్పల్ లోని రాజీవ్ కళ్యాణ మండపంలో రూ.68 లక్షలతో పనులు,ఉప్పల్ శాంతినగర్ షాదీఖానాలో రూ.10లక్షలతో అంతర్గత అభివృద్ధి పనులు,రామంతాపూర్ శ్రీరమణాపురంలో రూ.1.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,రామంతాపూర్ చర్చి కాలనీలో రూ.2.27 కోట్లతో పలు అభివృద్ధి పనులు, రూ. 1.18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం రూ. 1.9 లక్షలతో మంచినీటి పైప్ లైన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ,వెంకటేశ్వర కాలనీలో రూ.92 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్ లోని రెడ్డి-మున్నూరుకాపు శ్మశానవాటికలో రూ.38 లక్షలతో అభివృద్ధి పనులు,న్యూభారత్ నగర్ లో రూ. 1.48 లక్షలతో అభివృద్ధి పనులు,రూ.80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, రూ.68 లక్షలతో బాక్స్ బ్రెయిన్ నిర్మాణ పనులు,ఉప్పల్ శాంతినగర్ సత్యానగర్ లో రూ.97లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,ఉప్పల్ విజయపురి కాలనీలో రూ.58 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,ఉప్పల్ సాయిబాబా కాలనీ హనుమసాయినగర్ లో రూ. 64 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో రూ.43 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,ఉప్పల్ పోచమ్మ దేవాలయం ఎల్ఎన్ టియార్డ్ వద్ద రూ.కోటి 80 లక్షలతో కల్వర్టు నిర్మాణం పనులు,ఉప్పల్ చాకలి బస్తీ లో రూ.30 లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ సీసీ రోడ్ నిర్మాణ పనులు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి 79వ జయంతి వేడుకలు..

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ,ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ..



**ఉప్పల్,ఫిబ్రవరి11 (సూర్యరేఖ)** ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి అదేశాల మెరకు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే 79వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం 8:30 లకు వెంకట్ రెడ్డినగర్ డివిజన్ సీనియర్ నాయకులు హబ్సిగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ బి వి.చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,ప్రభుత్వ స్కూల్ లో నోట్ పుస్తకాలు పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ బి.విచారి తెలిపారు. కార్యక్రమానికి అభిమానులు,బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు అందరు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.విచారి మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గం తొలి ఎమ్మెల్యేగా,కాప్రా మున్సిపల్ చైర్మన్ గా,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ సభ్యులుగా దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సేవే పరమార్థంగా పనిచేసిన ఆయన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నేడు న్యూభరత్ నగర్ శ్రీమైసమ్మ దేవాలయంలో అశ్వత్థ-నింబవృక్ష కళ్యాణ మహోత్సవం..



**ఉప్పల్,ఫిబ్రవరి11 (సూర్యరేఖ)** ఉప్పల్ న్యూభరత్ నగర్ శ్రీమైసమ్మ దేవాలయంలో గురువారం అశ్వత్థ-నింబవృక్ష కళ్యాణ మహోత్సవం ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్య కవిత బాలకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 6గంటల నుండి గణపతిపూజ, పుణ్యహవాచనం నవగ్రహ స్థాపిత దేవత మంటపారాధన కలశస్తాపన మరియు ఆవాహిత దేవతా హోమం మరియు శ్రీమైసమ్మ అమ్మవారికి అభిషేకాలు,ఉదయం 8గంటల కు అశ్వత్థ-నింబవృక్ష కళ్యాణం,హారతి మంత్రపుష్పము,పూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

## పాతపేర్లతో ఉపాధి పనులు కల్పించాలి..

### ఫోటో విధానాన్ని రద్దు చేయాలి..



**నిజాంపేట,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పని ప్రదేశం స్థానిక సర్పంచ్,ఉపసర్పంచ్, కార్యదర్శితో పాటు కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఉద్దేశాలను అదేవిధంగా గత నెల రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేసి కొత్తగా ప్రవేశపెట్టిన వికాసిత్ భరత్ గ్రామీణ రోజు యోజన పథకం అనే పేరు గురించి అవగాహన కల్పిస్తూ పాత పద్ధతులే పేరు ఉండాలని,పనులు పాత పద్ధతుల్ని నడవాలని కూలీల హక్కులను విస్మరించకుండా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పనిచేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు విధానాన్ని తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేయాలని,పనికి తగ్గ వేతనం అందించాలని తెల్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్,ఉపసర్పంచ్ నజాం, కార్యదర్శి హరీఫ్ ఉషన్,ఫీల్డ్ అసిస్టెంట్ గోపి,ఉపాధి హామీ కూలీలు మహిళలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి




ఆర్థిక సహాయం అందజేసిన యువకులు..

**కొల్చారం,ఫిబ్రవరి11(సూర్యరేఖ)**అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బురిగల్ల రాములు(26)మృతి చెందాడు.గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడడంతో ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతదేహాన్ని గ్రామానికి తరలించారు.యువకుడు రాములు అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి కావడంతో గ్రామంలో ఉన్న యువకులు అందరూ కలిసి రూ.5వేలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమేశ్వర్ యూత్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు గురుప్రసాద్ అనిల్ పవన్ ఆనంద్ రవి ముదిరాజ్ రాజు,తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చెయ్యాలి



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మామిడి మాదేవి ఆధ్వర్యంలో సబ్జీమండి ప్రాంతంలోని మహిళా కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు సుగుణరెడ్డి అతిధులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ,జిల్లా అధ్యక్షురాలు షంబుల ఉషశ్రీ, ఉపాధ్యక్షులు ఆస్మాలు పాల్గొని మాట్లాడుతూ. పెదప్రజలకోసం కాగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ప్రభుత్వం ప్రవేశ పుడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ప్రతి నాయకుడు నాయకురాలు కృషిచేస్తూ,పార్టీని పటిష్ఠ పరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ హల్ హజరి కార్వాన్ నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు వనజ,ప్రధాన కార్యదర్శి హేమలత,కార్వాన్ నియోజకవర్గం ఏ.బ్లాక్ అధ్యక్షురాలు వనజ కార్వాన్ నియోజకవర్గం బి.బ్లాక్ అధ్యక్షురాలు షకీలా,డివిజన్ల అధ్యక్షులు సునీత సౌమ్య దుర్గా హేమలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ముగ్గురు డివిజన్,ల అధ్యక్షులు నియమితులైనారు.

## పదోన్నతి పొందిన పిహెచ్సి వైద్యులు..




**మందమర్రి,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా సేవలందిస్తున్న పిహెచ్సి వైద్యులు రమేష్ ,మానసలు(పీజీ)పదోన్నతి పొందారు.పట్టణ,మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన వైద్యులు డాక్టర్ రమేష్ జనరల్ ఫిజిషియన్,మానస డెర్మటాలజిస్ట్ గా పదోన్నతి పొందారు.పదోన్నతి పొందిన వైద్యాధికారులను పిహెచ్సి వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాట్లాడుతూ...వృత్తిపరమైన ప్రయాణంలో పదోన్నతి మైలురాయి దాటడం గొప్ప విజయమన్నారు.వృత్తి నైపుణ్యం అంకితభావం రోగులకు మరింతగా ప్రయోజనం కలగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కస్తూరి గంగాధర్ ఎఎన్ఎంలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సైనికుల్లా పని చేస్తాం..

సిరూర్ గ్రామంలో ఉచిత గ్యాస్ లు పంపిణి చేసిన సర్పంచ్ మారుతి,ఉపసర్పంచ్ శివరాజ్,లు




**అందోల్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరుర్ గ్రామ అభివృద్ధి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేస్తామని సర్పంచ్ మారుతి, ఉపసర్పంచ్ శివకుమార్ ముదిరాజ్,లు తెలిపారు. బుధవారం ఉజ్వల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పతకం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గ్యాస్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చేస్తున్న అభివృద్ధికి గ్రామ ప్రజలు వారికీ అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జియాగూడ జోషిగల్లిలోని కృష్ణవేణి స్కూల్ లో బాలుడిపై దాడి,తలకు గాయం








**పాఠశాల గుర్తింపును రద్దు చెయ్యాలని డిమాండ్..**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)**జియాగూడ దుర్గానగర్ కు చెందిన లక్ష్మీకాంత్ చారి కుమారుడు ప్రణయ్ చారి జోషిగల్లి కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ లో 5వ తరగతి చదువుతున్నాడు.కాగా మంగళవారం స్కూల్ కు వెళ్లిన ప్రణయ్ చారిపై తోటి విద్యార్థి దాడి చేసి తలపగల గొట్టాడు.పూర్తి వివరాల్లోకి వెళితే జియాగూడలోని జోషిగల్లి ప్రాంతంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బ్రాంచ్ లో ఓబాలుడిపై మరో బాలుడు దాడి చేసి తల పగలగొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది.జియాగూడ దుర్గానగర్ కు చెందిన లక్ష్మీకాంత్ చారి కుమారుడు ప్రణయ్ చారి జోషిగల్లి కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ లో 5వ తరగతి చదువు తున్నాడు.కాగా మంగళవారం స్కూల్ కు వెళ్లిన ప్రణయ్ చారిపై తోటి విద్యార్థి దాడి చేసి తలపగల గొట్టాడు. ఆసమయంలో పాఠశాల క్లాస్ టీచర్ లేకపోవడం చిన్నగా తలెత్తిన గొడవలో ఈదాడి జరిగింది.కాగా స్కూల్ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వల్లనే సంఘటన జరిగిందని పలువురు ఆరోపించారు. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన లకిడికపూల్ ప్రాంతంలో గల శ్రీకరా ప్రవేట్ ఆసుపత్రికి తరిలించి చికిత్సలు చేయించారు. పాఠశాలలో సౌకర్యాల పేరుతో అడ్డగోలుగా ఫీజులు వాసులు చేస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని బాధితుడి తల్లిదండ్రులు కూరుతున్నారు.ప్రస్తుతం బాలుడి పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం అందింది.ఈ ఘటనపై పోలీస్ లు గాని,విద్యశాఖా అధికారులు గాని ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంపై విద్యార్థి తల్లి దండ్రులు,స్థానికులు సర్వత్రా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జియగూడలోని జోషిగల్లి ప్రాంతంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బ్రాంచ్ పాఠశాల గుర్తింపును రాద్దు చెయ్యాలని పార్టీలకు అతీతంగా డిమాండ్ చేస్తున్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి..

**తహసిల్దార్ శ్రీనివాస్**




**వెల్దుర్తి,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.బుధవారం వెల్దుర్తి మండలంలోని కుక్కునూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వెల్దుర్తి తహసిల్దార్ సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని భుజించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను సమకూర్చి రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి సీతారాం,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 40పోలింగ్ బూతుల్లో పెరిగిన ఓట్లు శాతం..





**ఖమ్మం/కల్లూరు,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్,బీఆర్ఎస్, నాయకులు హోరాహోరీగా సమీకరించి ఓట్లు శాతాన్ని భారీగా పెంచారు.87.08 శాతం ఓటింగ్ అవడంతో పార్టీల వారీగా ఎవరు వారు సర్వే చేసుకుంటున్నారు.ఈ ఎన్నికల్లో మున్సిపల్ సిబ్బంది వృద్ధులు వికలాంగులకు సహాయ చర్యలు నిర్వహించి ఓట్లు శాతాన్ని పెంచేందుకు కృషి చేశారు బుధవారం ఉదయం వివిధ పార్టీ కార్యకర్తలు కొన్ని వార్డులలో డబ్బు పంపకాలు ముమ్మరంగా నిర్వహించారు.

## కల్లూరు మున్సిపాలిటీలో ముమ్మరంగా, ముక్క మందు,డబ్బు,పంపిణీ..



**ఖమ్మం,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** పురపాలికల ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు వారం రోజులుగా రకరకాల ప్రచారాలు చేశారు.చాలా చోట్ల త్రిముఖ ద్వితీయ పోటీల్లో ఉండగా తమకు అనుకూలంగా ఓట్లు వేయాలని సుక్క,ముక్క,నగదు విచ్చలవిడిగా పంపిణీ చేశారు.పట్టణంలో ఓటుకు రూ.2 వేలు నుంచి రూ.3 వేలు వరకు అభ్యర్థులు రాత్రి పంపిణీ చేయగా మరికొందరు తెల్లవారుజామున పంపిణీ చేసినట్లు సమాచారం. పోలింగ్ ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 వరకు ప్రశాంతంగా ముసాయి.ఈ ఎన్నికలలో కల్లూరు మున్సిపాలి సిబ్బంది,పోలీస్ సిబ్బంది ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా ఓటర్లకు సహాయ సహకార అందించారు.

## రాయికల్ లో యువ ఓటర్ల జోష్..!ప్రజాస్వామ్యానికి కొత్త ఊపు..

**మొదటి ఓటుతో యువతలో ఉత్సాహం..**



**రాయికల్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో యువ ఓటర్ల ఉత్సాహం కనిపించింది.11వ వార్డుకు చెందిన శ్రీరాముల భాను,కట్కం వర్ష, హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చి పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.భాను శ్రీతొలిసారి తన ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ యువత తమ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆమె కోరారు ఎన్నికల ప్రక్రియలో యువత భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యానికి బలమని అభిప్రాయపడ్డారు.పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో కూడా యువ ఓటర్లు హాజరై ఉత్సాహంగా ఓటు వేశారు.మొదటి ఓటు వేయడం పట్ల యువతలో కనిపించిన ఆనందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**వరంగల్ :** పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం ఎన్నికలు జరుగుతుండడంతో, వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఎన్నికలు జరుగుతున్న రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు ఘన్పూర్ మున్సిపల్ సంబంధించి రెండు పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్, సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు, ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో సంబంధిత పోలింగ్ స్టేషన్ ఇంచార్జ్ అయిన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు నర్సయ్య, భీం శర్మతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు వున్నారు.

# ప్రశాంతంగా కొనసాగిన ఐదు మున్సిపాలిటీల ఎన్నికల పక్రియ

**పోలింగ్ సరళి,పోలీస్ బందోబస్త్ పరిశీంచిన పోలీస్ కమిషనర్**



**ఖమ్మం,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లాలో కొనసాగిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఎదులాపురం, వైరా,కల్లూరు మధిర,సత్తుపల్లి మున్సిపాలిటీలో కొనసాగిన ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు.పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు,రామానుజం,కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్,తో పోలింగ్ పక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు శాంతియుతవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

# తుక్కాపూర్ లో తొలి గ్రామ సభ



**ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పలు కీలక అంశాలపై చర్చ..**

**కొల్చారం,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడిన అనంతరం తుక్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం తొలి గ్రామసభను సర్పంచ్ దొడ్లె ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ గ్రామసభలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పలు కీలక అంశాలను చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన తీర్మానాలను ఆమోదించారు.గ్రామంలో పారిశుధ్య పనుల మెరుగుదల,నూతన సీసీ రోడ్ల ఏర్పాటు ప్రతిపాదనలు,త్రాగునీటి సౌకర్యం తదితర అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.అనంతరం గ్రామ సమావేశ మందిరంలో గ్రామ ప్రజలు,పెద్దల సమక్షంలో గ్రామసభలో చర్చించిన అంశాలను వివరించి గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఉపసర్పంచ్ రవీందర్,వార్డు సభ్యులు దొడ్ల చంద్రకళ రాజప్ప, సుధాకర్,అంజయ్య మమతా శ్రీనివాస్,గంగయ్య, నవీన్ కుమార్ సంగీత గ్రామ పెద్దలు దత్తురావు,సిద్దప్ప మల్లప్ప మంగళ కృష్ణ మంగలి పందరి శివాజీ దిగంబర్ సీకయ్య ఎలుక చంద్రయ్య, రామకృష్ణయ్య విష్ణువర్ధన్ మంగళి నరసింహులు, ఆయిలి శేఖర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ గురుకులంలో జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు..



**ధన్వాడ,ఫిబ్రవరి11 (సూర్యరేఖ)** నారాయణ పేట జిల్లా డివైస్ ఓ వెంకటేష్ ఆదేశాల మేరకుస్థానిక కొండాపూర్ పీఎం శ్రీగిరిజన గురుకులంలో గురువారం నెట్ బాల్ ఫుట్బాల్ సాఫ్ట్ బాల్ హ్యాండ్ బాల్ అధ్యాపటియా మరియు చెస్. క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు డా.ఎం రామ్మోహన్ గౌడ్ తెలిపారు. ఈ పోటీలలో నైపుణ్యత గల క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 20నుండి 23వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ 2026 పోటీలలో నారాయణపేట జిల్లా తరపున పాల్గొననున్నారని వారు తెలిపారు.ఈ జిల్లా స్థాయి చెస్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు వారి వారి చెస్ బోర్డులు వెంబడ తీసుకొని రావాలని అన్ని కీళ్లకు సంబంధించిన క్రీడాకారులు ఉదయం 9 గంటలలోపు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని వారు తెలిపారు.

# ఎలకుర్తి గ్రామ సభలో అభివృద్ధి తీర్మానాల వరద

గ్రామ సమస్యలపై కఠిన చర్యలకు ఎలకుర్తి సభ గ్రీన్ సిగ్నల్..
మురుగు నుంచి మౌలిక సదుపాయాల వరకూ కీలక తీర్మానాలు..
ఎలకుర్తి అభివృద్ధికి గ్రామ సభ దిశానిర్దేశం..






**మెదక్ జిల్లా/టేక్మాల్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎలకుర్తి గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల బలోపేతంపై పలు కీలక తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. పారిశుధ్యం, భద్రత,నిర్మాణ నియంత్రణ ఆరోగ్యం,నీటి పారుదల, రహదారుల అభివృద్ధి అంశాలపై సభ గట్టిగా నిర్ణయాలు తీసుకుంది. గ్రామంలోని మురుగు కాలువలను తక్షణమే శుభ్రం చేయాలని ఓవర్‌హెడ్ ట్యాంకులకు భద్రతా మూతలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.కొత్తగా ఇండ్లు నిర్మించేవారు గ్రామపంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు.వార్డు సభ్యులు ప్రతి వార్డ్‌లో పర్యటించి ప్రజా సమస్యలు సేకరించి నివేదికలు ఇవ్వాలని సర్పంచ్ దేవప్రసాద్ సూచించారు.అవసరమైన చోట కరెంట్ స్తంభాల మంజూరు,రోడ్ల సరిహద్దులు దాటి నిర్మించిన ఇండ్లకు నోటీసులు ఇచ్చి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఆరోగ్య సబ్‌సెంటర్ భవనం నిర్మాణం,డాక్టర్ నియామకం అంగన్వాడీ ఐకేపీ భవనాలు ఏటిగడ్డకు మట్టి రోడ్డు నిర్మాణానికి సభ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గత వర్షాకాలంలో దెబ్బతిన్న కట్టల మరమ్మతులు గ్యాన గట్టు అవతల బ్రిడ్జి నిర్మాణం,పలు కట్టలకు తూముల ఏర్పాటు ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించాలని తీర్మానించారు.ఈ సమావేశంలో సర్పంచ్ దేవప్రసాద్,ఉపసర్పంచ్ వాణి నవీన్ సెక్రటరీ సత్యనారాయణతో పాటు వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు బ్యాంకు అధికారులు,గ్రామ పెద్దలు,పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి వివేక్
రాష్ట్రవ్యాప్తంగా 85శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది..
కార్మిక &మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రి,ఫిబ్రవరి11(సూర్యరేఖ)**ప్రజాపాలన ప్రభుత్వంలో ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించబడుతున్నాయని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం తన నివాసం నుంచి హైటెక్ సిటీలోని 227వ బూత్ వరకు నడుచుకుంటూ వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థంగా అందిస్తున్నదని చెప్పారు. ప్రస్తుత ప్రజాపాలనలో ఎక్కడా పోలీసు ఒత్తిడి లేదని స్పష్టం చేశారు.గత




బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పోలీసులను ఉపయోగించి ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, ప్రజాస్వామ్యాన్ని హరించి,ఎన్నికలు నిర్వహించకుండా బెదిరింపులకు పాల్పడి ఏకగ్రీవాలు చేయించిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎలాంటి బెదిరింపులు లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా



85శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## శివరాత్రి సందర్భంగా వైభవంగా ముస్తాబవుతున్న పెంబట్ల కోనాపూర్ దుబ్బ రాజన్న దేవస్థానం...

ఈవో అనూష,ఫౌండర్ చైర్మన్ పొరల శంకరయ్య



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి11(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లాసారంగాపూర్ మండలంలో వెలిసిన దుబ్బరాజన్న దేవస్థానం అశీగ రంగ వైభవంగా కలర్లతో రూపుదిద్దుకుంటుంది.మహాశివరాత్రి దృష్టిలో పెట్టుకొని సుమారు నాలుగు లక్షల భక్తులు దుబ్బరాజన్న దేవాలయంను దర్శించుకుంటారు. గనుక భక్తులకు నీటి వసతి రవాణా సౌకర్యాలు, మరుగుదొడ్ల, నిర్మాణాలు మరియు అన్ని విధాలుగా అందుబాటులో ఉండాలని ధర్మకర్తలు దుబ్బరాజన్న టెంపుల్ ను అన్ని విధాలుగా భక్తులకు అందుబాటులో ఉంటాయని ఈవో అనూష తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ పొరల శంకరయ్య,మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న ధర్మకర్తలు వాసన శ్రీనివాసు,పిన్నెం సత్యం, పంగకిష్టయ్య,కొలువయ్ శేఖర్,ఆలయ సిబ్బంది సీనియర్ రజినీకాంత్ క్లార్కులు పూజారులు, చంద్రశేఖర్,పంతులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ సైన్స్ కళాశాలకు ఈనెల12,13న సెలవులు






జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**జగిత్యాల జిల్లా, ఫిబ్రవరి11 (సూర్యరేఖ)** జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ సైన్స్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నందున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఐఏఎస్ ఆదేశాల మేరకు ఈనెల12,13 తేదీలలో కళాశాలకు సెలవులు ప్రకటించడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు.అందువల్ల బోధనా సిబ్బంది బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు గమనించాలని విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని జగిత్యాల ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.అశోక్ తెలిపారు.

## మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీశైలంకు ప్రత్యేక బస్సులు

**దామరగిద్ద,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** :నారాయణపేట పట్టణ,పరిసర గ్రామాల ప్రజలకు మహాశివరాత్రి సందర్భంగా నారాయణపేట నుండి శ్రీశైలంకు ప్రత్యేక బస్సులను ఈ నెల 13 నుంచి 16 వ తేదీ వరకు భక్తుల సౌకర్యార్థం స్పెషల్ బస్సులు నడపడం జరుగుతుందని డిపో మేనేజర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 13,14 తేదీలు రెండు రోజులు నారాయణ పేట నుంచి 5,6,7,8 గంటలకు బయలుదేరుతుందన్నారు.మళ్లీ అదే రోజు శ్రీశైలం నుండి 12.15,13.15,14.40,15.40 గంటలకు బయలుదేరి నారాయణపేటకు 18.45,19.45,21.10,22.10 కు చేరుతుందన్నారు.15 వ తేదీ మహాశివరాత్రి రోజు 16 బస్సులు నడపబడునని,భక్తులు గమనించాలన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌లను సద్వినియోగించుకోవాలి..

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** సీఎం రిలీఫ్ ఫండ్ లను ప్రజలు సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా పీఅండ్ టీ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్జర్ మోలీయకు కుమార్తె వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కును మాజీ మేయర్ మహేందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్, లు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...పేదలకు ఇలాంటి సీఎం రిలీఫ్ ఫండ్ లు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్ నదీం ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ స్ఫూర్తి మరువలేనిది..

అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా సెక్రెటరీ కొమురయ్య,లు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)**దీన్ దయాల్ ఉపాధ్యాయ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా సెక్రెటరీ కొమురయ్యలు అన్నారు.హైదర్ గూడ చౌరస్తాలో జనతా పార్టీ వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వారు పాల్గొని మాట్లాడుతూ...జనసంఘ్ వ్యవస్థాపక సభ్యులు బీజేపీ సిద్ధాంత కర్త,ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రవచించిన జాతీయవాది అని కొనియాడారు.అంత్యోదయ పథకం ద్వారా సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలను తీసుకువెళ్లాలని పిలుపునిచ్చిన మానవతావాది,జాతీయవాదాన్ని భారతీయ సాంస్కృతిక జీవన వైరుధ్యాన్ని ప్రతిబింబించేలా,అట్టడుగు వర్గాల అభ్యున్నతే పార్టీ అంతఃసూత్రంగా సమాజ హితం,దేశ హితం కోసం పని చేశారన్నారు. సిద్ధాంతాల పునాదుల మీద యావత్ ప్రపంచానికి ఆదర్శవంతమైన పార్టీకి ప్రాణ ప్రతిష్ట చేసిన వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కడెం సుధాకర్,రాజా శేఖర్,విజయ్,జయనంద్ రెడ్డి సిద్దేశ్వర్ రమేష్,కిరణ్,కృష్ణ,రాజు,ప్రధాన కార్యదర్శులు జగన్,పెంజర్ల వెంకట్ రెడ్డి,విమల్,శర్మ,శ్రీకాంత్ చారి,రాము భరత్ సతీష్ హరి విజయ్ శివ,విజయ,స్వామి,శ్రీధర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,శేఖర్,శెట్టి రాజు ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థలను నిబంధనల మేరకు నడపాలి..

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి11 (సూర్యరేఖ)**ప్రైవేట్ విద్యా సంస్థలను నిబంధనల మేరకు నడపాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ అన్నారు.సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి ప్రాంతంలోని శ్రద్ధ ప్రైవేటు పాఠశాలలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం సంఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడటం,ఫైర్ సేఫ్టీ వంటి ప్రాథమిక భద్రతా సౌకర్యాలు లేకపోవడం,సరైన తనిఖీలు జరగకపోవడం వలన విద్యార్థుల ప్రాణ భద్రత ప్రమాదంలో పడుతుందని ఆయన అన్నారు.ఈ ఘటనను ఒక హెచ్చరికగా తీసుకొని,సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఏదైనా ప్రైవేటు లేదా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే ముందు ఆ పాఠశాల భవనం సురక్షితమా అని ప్రశ్నించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లే మార్గాలు ఉన్నాయా,ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉన్నాయా,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా అనే విషయాలను తప్పనిసరిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచించారు.పిల్లల భవిష్యత్తు మాత్రమే కాదు,వారి ప్రాణ భద్రత కూడా తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు అవుతున్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి పాఠశాల విద్యార్థుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మీసాల లక్ష్మీ నివాస్ పిలుపునిచ్చారు.

# మున్సిపాలిటీల విలీనం రాజకీయ లబ్ది కోసమే

## రాజేంద్రనగర్ సర్కిల్ ను గ్రేటర్ లో విలీనం చేయడాన్ని సహించేది లేదు..

### హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చెట్టి నరేందర్ రావు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్‌ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.రాజేంద్రనగర్ ను సైబరాబాద్ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చెట్టి నరేందర్ రావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా హైదర్ గూడ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెట్టి నరేందర్ రావు మాట్లాడుతూ. ఎలాంటి అధ్యయనం చేయకుండా అశాస్త్రీయంగా విలీన నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. రాజేంద్రనగర్ ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా మున్సిపాలిటీలో విలీనం చేయడం అన్యాయమన్నారు. ప్రజాభిప్రాయం ఎమ్మెల్యేలు ఎంపీల అభిప్రాయం తీసుకోకుండా గ్రేటర్ లో కలపడం అన్యాయమన్నారు.ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. రాజేంద్రనగర్‌ను సైబరాబాద్ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి,పోరెడ్డి ధర్మారెడ్డి,రావుల జంగయ్య జలగం చిత్తారి,నల్లింగ్ అజయ్ కుమార్ శ్రీవర్ధన్ రెడ్డి సదానంద్ రాజేష్ గిరి ముఖేష్ హరీష్ ఆనంద్ ప్రవీణ్ మధు యాదగిరి సాయి తేజ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి ఓటుతో బాధ్యత చాటిన శ్రీనిధి..

**యువ ఓటర్ల ఉత్సాహంతో పోలింగ్ కేంద్రాల్లో సందడి..**



**రామాయంపేట,ఫిబ్రవరి11(సూర్యరేఖ):** ప్రజాస్వామ్య పండుగగా కొనసాగే మున్సిపల్ ఎన్నికల్లో యువత ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మంజీర విద్యాలయం పోలింగ్ కేంద్రంలో యువతి శ్రీనిధి తన తొలి ఓటు హక్కును వినియోగించి బాధ్యతాయుత పౌరురాలిగా నిలిచింది. మొదటిసారి ఓటు వేయడం చాలా సంతోషంగా,గర్వంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది."రాజ్యాంగం కల్పించిన ఈ శక్తివంతమైన హక్కు ప్రతి పౌరుడి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. యువతి-యువకులు అందరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి" అని శ్రీనిధి పిలుపునిచ్చింది.పోలింగ్ ప్రారంభం నుంచే యువ ఓటర్లు ఉత్సాహంగా కేంద్రాలకు తరలివస్తుండటంతో 5వ వార్డులో సందడి వాతావరణం నెలకొంది.తొలి ఓటు వేసిన యువతను అధికారులు,సిబ్బంది అభినందించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన సాధనమని,యువత భాగస్వామ్యం ఎన్నికల విజయానికి ప్రతీకగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.మొదటిసారి ఓటు వేస్తున్న యువతలో కనిపిస్తున్న చైతన్యం ప్రజాస్వామ్యానికి శుభ సూచకమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.మొత్తంగా రామాయంపేటలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతుండగా,యువ ఓటర్ల స్పందన ఎన్నికలకు కొత్త ఊపునిచ్చింది.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిభిరాలు నిర్వహించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత**



**మందమర్రి,ఫిబ్రవరి11(సూర్యరేఖ) :** వాతావరణ మార్పుల మూలంగా సీజనల్ వ్యాధులను నివారించడానికి విరివిగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజారోగ్య రక్షణకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఎస్ అనిత సూచించారు. పట్టణంలోని దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యాధికారి,సిబ్బందితో వైద్య కార్యక్రమాల అమలును చర్చించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడాతూ. వాతావరణ మార్పులతో వ్యాధులు వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు ఈ సందర్భంగా సమీక్షించారు.అసంక్రమణ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ముందుగా గుర్తించి మందులను అందించడం,అవగాహన కలిగించాలని సూచించారు.ఆశ్రమ పాఠశాలలు పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు వివరాలను సరి చూడాలని,వంట సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలన్నారు.100 శాతం గర్భవతుల వివరాలు నమోదు చేసి,టీకాలు ఇప్పించాలని,క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను ముందుగా గుర్తించి మొబైల్ ఎక్స్రే ద్వారా మారుమూల ప్రాంతాలలో ఈ సేవలను పూర్తి చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులతో సమన్వయం చేసుకుంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల లారీల అడ్డా దగ్గర 4 లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని భవన నిర్మాణ గ్రేటర్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ కే.చెన్నయ్య అన్నారు.ఈ మేరకు లారీల ఓనర్స్ డ్రైవర్స్,వర్కర్స్ తో మాట్లాడిన సీఐటీయూ స్వామి ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన క్యాతన్ పల్లి పుర పోలింగ్

**71.87 శాతం పోలింగ్ నమోదు**

**ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు**



**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** :రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ క్యాతన్ పల్లిలో ప్రశాంతంగా ముగిసింది.14 కేంద్రాల్లో అధికారులు 45 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయగా మున్సిపాలిటీలోని 22 వార్డుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన పోలింగ్ మున్సిపల్ పోలింగ్ 72.87 శాతం నమోదు అయ్యింది.పోలింగ్ కేంద్రాల వద్ద పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు వారి మద్దతుదారులు,ప్రధాన పార్టీల నాయకులు,కార్యకర్తలు,వారి వారి పార్టీ గుర్తులకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దంపతులు,బిఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి రాజా రమేష్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కమ్యూనిస్ట్ పార్టీలు బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవడం వంటి అంశాలు ఎన్నికల్లో ఆసక్తిగా నిలిచాయి.ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వృద్ధులు వికలాంగులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించడంతో పాటు కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.సాయంత్రం 5 గంటలకు ఎన్నికలు ముగిసిన అనంతరం సంబంధిత ఎన్నికల అధికారులు స్థానిక సింగరేణి ఆర్కేసిఓఎ క్లబ్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు పోలింగ్ బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ బందోబస్త్ నడుమ తరలించారు.చెదురుమదురు ఘటనలు మినహా ఓటింగ్ ప్రశాంతంగా పూర్తి కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.ఎన్నికల సజావుగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎన్నికల అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పర్స రమేష్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలతో పటిష్ట బందోబస్తు చేపట్టారు.ఇదిలా ఉండగా పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తుండగా అభ్యర్థుల భవితవ్యం పోలింగ్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉండగా ఈనెల 13 న (శుక్రవారం) అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

## నేటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**



**మందమర్రి,ఫిబ్రవరి11(సూర్యరేఖ) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ సింగరేణిలో నెలకొన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు.బుధవారం ఏరియాలని కేకే 5 గని పై నిర్వహించిన సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు కంది శ్రీనివాస్ (ఏఐటీయూసీ),జంగిలి రవీందర్ (తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం),రాంశెట్టి నరేందర్ (ఐఎన్టీయూసీ)లు మాట్లాడుతూ..కార్మికులకు అండగా ఉన్న కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసి కార్మికులను విదేశీ పెట్టుబడిదారుల క్రింద బానిసలుగా మార్చేందుకు కార్మికులకు చట్టాలు లేకుండా కోడ్ లుగా మార్చి కార్మికవర్గాన్ని శ్రమదోపిడికి గురిచేయడానికి చూస్తున్నారని మండిపడ్డారు.బ్రిటిష్ హయాంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక హక్కులను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని,ఇదే అమలు జరిగితే కార్మిక వర్గం సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోవడమే కాకుండా కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికవర్గ ప్రయోజనాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమయంలో సింగరేణి కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి సమ్మె ద్వారా కార్మికుల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు.

## రామాయంపేటలో ఉద్రిక్తత

**ఏడవ వార్డులో ఇరువర్గాల మధ్య వాగ్వాదం..**



**రామాయంపేట,ఫిబ్రవరి11(సూర్యరేఖ) :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ అభ్యర్థి తరఫున డబ్బులు పంచుతున్నారని,ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు వార్డులో తిరుగుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.ఈ ఆరోపణల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణ వాతావరణం ఏర్పడింది.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నిబంధనలకు విరుద్ధంగా వార్డులో సంచరిస్తున్న బయటి ప్రాంతాల వ్యక్తులను గుర్తించిన పోలీసులు వారిని అక్కడి నుంచి బలవంతంగా పంపించి వేశారు.ఇరువర్గాల నాయకులకు హెచ్చరికలు జారీ చేసి శాంతి భద్రతలు పాటించాలని సూచించారు.ప్రస్తుతం వార్డులో పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ద

## గురుస్వాములకు పాద పూజలు చేసి ఆశీర్వచనాలు పొందారు..





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి11(సూర్యరేఖ)** కార్వాన్ ప్రాంతంలోని శివదీక్ష స్వాములు ప్రభు పూజారి గురుస్వామి,కొండన్నగురుస్వామి తదితర శివకుమార్ అంజి రమేష్ మహేష్ సురేందర్ గురుస్వాము బృందంకు శివదీక్ష స్వాములు ప్రత్యేక పాద పూజలు జరిపి ఆశీర్వచనాలు పొందారు.ఈ పూజ కార్యక్రమంలో శివదీక్ష స్వాములు రామకృష్ణ, నాగరాజ్,వీరాంజనేయులు తదితర శివదీక్ష స్వాములు కలిసి గురుస్వాముల పాదపూజలు చేసిన ఆశీస్సులు తీసుకున్నారు.

